GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 7 | సంచిక : 314 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 22.05.2025 | పేజీలు : 3

## దళంలో చేరాక స్వగ్రామానికి రాలేదు

### - నంబాల చిన్ననాటి స్నేహితుడు



**టీ మీడియా, మే 21,-శ్రీకాకుళం :** ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యనపేటలో స్తబ్దత నెలకొంది. నాలుగు దశాబ్దాల క్రితం నుంచి నంబాల గ్రామానికి దూరమైనట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ప్రాథమిక విద్య గ్రామంలోని పూర్తిచేశారు. టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తిచేశారు. ఐతే నంబాల కేశవరావు నక్సల్బరీ ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూరాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. 1955లో జన్మించిన కేశవకు ఒక సోదరుడితో పాటు ముగ్గురు సోదరీమణులు ఉన్నారు. వీరంతా వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడ్డారు. వారి కుటుంబసభ్యులు సైతం గ్రామానికి వచ్చిన దాఖలాలు లేవని స్థానికులు చెబుతున్నారు.

# దద్దరిల్లిన దండకారణ్యం..



## 28 మంది మావోయిస్టుల హతం
## అగ్రనేత నంబాల కేశవరావు మృతి



**టీ మీడియా, మే 21, నారాయణపూర్ :**ఆపరేషన్ కగార్ దూకుడు పెరిగింది. దట్టమైన అడువుల్లో తుపాకులు గర్జిస్తున్నాయి. మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ పడుతోంది. భద్రతాబలగాలు వారిని రౌండప్ చేస్తూ హతమారుస్తున్నాయి. తాజాగా.. చత్తీస్‌గఢ్ నారాయణపూర్ జిల్లా అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బుధవారం పోలీసులకు, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయి.. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పేర్కొంటున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక జవాన్ మృతి చెందగా.. ఇద్దరికి గాయాలయ్యాయి.అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మూడు జిల్లాల భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.. ఉదయం నుంచి %ఇ=+% జవాన్లకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శి, అగ్ర నేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మృతి చెందినట్లు సమాచారం.. అంతేకాకుండా పలువురు కీలక నేతలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు .. వరంగల్ ఆర్ఈసీలో చదివారు. గంగన్న పేరుతో ఏవోబీలో కేశవరావు కీలక పాత్ర పోషించారు.పార్టీ కేంద్ర కమిటీ సెక్రెటరీ ఎన్కౌంటర్‌లో మృతి చెందడం.. మావోయిస్ట్ పార్టీ చరిత్రలోనే అతి భారీ నష్టంగా పేర్కొంటున్నారు. ఈ ఎన్‌కౌంటర్ కు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

### ఎవరీ కేశవరావు?

గాగన్న అలియాస్ ప్రకాష్, అలియాస్ క్రిష్ణ, అలియాస్ విజయ్, అలియాస్ కేశవ్, అలియాస్ బస్వరాజు, అలియాస్ బీఆర్, అలియాస్ దారప్పు నరసింహారెడ్డి, అలియాస్ నరసింహ. మావోయుస్టు పార్టీ సారథ్య బాధ్యతలు చేపట్టిన నంబాల కేశవరావుకు ఉన్న వివిధ పేర్లు ఇవి.కేశవరావుది శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాలి మండలం జియ్యన్నపేట.. శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటాన్ని ఆయన అతిదగ్గర నుంచి చూశారు. విద్యార్థి దశ నుంచే విప్లవ రాజకీయాలవైపు ఆకర్షితుడై అంచెలంచెలుగా ఎదిగారు. సూరపనేని జనార్దన్ తర్వాతి తరంవాడైన కేశవరావు.. వరంగల్లోని రీజనల్ ఇంజనీరింగ్ (ప్రస్తుతం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) కాలేజీలో 1974లో ఇంజనీరింగ్ చదివారు. 1975 లోఅజ్ఞాతంలోకివెళ్లారు.కేశవరావుది మిలిటరీ వ్యూహరచనలో అందెవేసిన చేయి. అత్యాధునిక పేలుడు పదార్థాల వినియోగంలో, పేలుళ్లకు సంబంధించిన అధునాతన ప్రక్రియల ఆచరణలోనూ కేశవరావు నిపుణుడు. మావోయుస్టు పార్టీ సైనిక విభాగానికి కేశవరావు కీలక వ్యూహకర్త. మావోయుస్టు పార్టీలోని అత్యున్నత సైనిక విభాగం సెంట్రల్ మిలిటరీ కమిషన్ బాధ్యతలను ఆయన నిర్వర్తించారుఅంతేకాకుండా జోనల్ కమిటీ, స్పెషల్ ఏరియా కమిటీ లాంటి పార్టీలోని మిలిటరీ సబ్కమిటీల బాధ్యత కూడా కేశవరావుదేనని పోలీసుల అంచనా. మావోయుస్టు ప్రాబల్య రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్ గఢ్ పై ఆయనకు సంపూర్ణ అవగాహన ఉంది.ఆరు నెలల క్రితం నుంచే కేశవరావు మావోయిస్టు పార్టీ బాధ్యతలను పర్యవేక్షిస్తున్నప్పటికీ.. తాజాగా అధికారికంగా ఈ నిర్ణయం వెలువడిందని తెలుస్తోంది. పార్టీని బలోపేతం చేయడంలో, కేడర్ రిక్రూట్మెంట్లో కేశవరావు బాధ్యత కీలకమని తెలుస్తోంది.1980లో అప్పటి పీపుల్స్ వార్ అనుబంధ విద్యార్థి సంఘం ఆర్ఎస్యూ, ఏబీవీపీ విద్యార్థి సంఘాల మధ్య ఘర్షణ సందర్భంగా ఒకే ఒక్కసారి కేశవరావు శ్రీకాకుళంలో అరెస్టయ్యారు. ఆయన తండ్రి వాసుదేవరావు అధ్యాపకుడిగా పనిచేసేవారు.ఆయన కళింగ సామాజిక వర్గానికి చెందిన వారు. మావోయుస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పలు దాడుల్లో కేశవరావు కీలక నిందితుడిగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అలిపిరిలో బాంబుదాడి ప్రధాన సూత్రధారి.. అలాగే.. తాజాగా ఏపీలో అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే సోములపై దాడి వ్యూహకర్త కేశవరావేనని అంచనా..

### ఇంత పెద్ద నేత చనిపోవడంమొదటిసారి : అమిత్ షా

పోలీసుల ఎన్‌కౌంటర్‌లో సీపీఐ-మావోయిస్టు ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ్ రావు చనిపోయినట్లు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ మేరక ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నక్సలిజంపై భారత్ చేస్తున్న మూడు దశాబ్దాల పోరాటంలో ప్రధాన కార్యదర్శి స్థాయి నాయకుడిని భద్రతా దళాలు అంతం చేయడం ఇదే మొదటిసారి అని అన్నారు."నక్సలిజాన్ని నిర్మూలించే పోరాటంలో ఇది మైలురాయి. ఈరోజు ఛత్తీస్‌గఢ్‌లోని నిరాయణపుర్‌లో జరిగిన ఆపరేషన్‌లో మన భద్రత దళాలు 27మంది భయంకరమైన మావోయిస్టులను మట్టుబెట్టాయి. వీరిలో సీపీఐ- మావోయిస్టు ప్రధాన కార్యదర్శి, అగ్ర నాయకుడు, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగానిలిచిన నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు ఉన్నారు." అని అమిత్ షా పేర్కొన్నారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో పాల్గొన్న భద్రతా దళాల ధైర్య సాహసాలను ప్రశంసించారు. ఈ ఆపరేషన్ తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారని, 84మంది లొంగిపోయారని తెలిపారు. 31 మార్చి 2026లోగా నక్సలిజాన్ని నిర్మూలించాలని మోదీ ప్రభుత్వం నిశ్చయించుకుందని ఉద్ఘాటించారు.

### ప్రధాని మోదీ రిట్వీట్

ఈ అద్భుతమైన విజయం సాధించిన మన దళాలను చూసి గర్విస్తున్నాము. మావోయిజం ముప్పును నిర్మూలించడానికి, మన ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది." అని అమిత్ షా ట్వీట్‌ను రిట్వీట్ చేశారు ప్రధాని మోదీ.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



**టీ మీడియా, మే 21,-హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేయడంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఈ మేరకు వర్షాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులుకు ఆదేశాలు జారీ చేశారు. వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షాలు పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సీఎం తెలిపారు. ధాన్యం రోడ్లపై ఆరబోస్తే తడవకుండా జాగ్రత్తలు తీసు కోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా తగిన చర్యలు తీసు కోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలుఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు అన్నారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. భారీ వర్షాలతో పాటు కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయడంతో చెట్లు, విద్యుత్ స్థంభాలు విరిగిపడే అవకాశం ఉందని..అలాంటివి సంభవిస్తే వెంటనే క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాష్ట్రంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. గత రెండు మూడు రోజులుగా ఉదయం నుంచి ఎండవేడితో సతమతమవుతున్న తెలంగాణ వాసులకు వరుణుడు ఉపసమనాన్ని కలిగించాడు. హైదరాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు ఎండల నుంచి ఉపసమనం పొందుతున్నారు. బంగాళాఖాతంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండడంతో ఈ వర్షాలు కురుస్తున్నట్టు తెలుస్తోంది. కాగా మరో రెండ్రోజుల్లో ఈ నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## రాష్ట్ర రాజధానిలో ఉగ్రజాడలు?

### • అప్రమత్తమైన పోలీసులు • నిఘా వర్గాల జల్లెడ

**టి మీడియా, మే 21, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్? నగరంలో మరోసారి ఉగ్రజాడలు కలకలం రేపుతున్నాయి. రెండ్రోజుల కిందట సికింద్రాబాద్ బోయగూడలో సమీర్ అనే యువకుడిని ఏపీ రాష్ట్రానికి చెందిన విజయనగరం పోలీసులు అదుపులోకి తీసుకోవడం ఉలికిపాటుకు గురిచేసింది. పాకిస్థాన్ నిఘా వర్గాలకు మనదేశ రక్షణ సమాచారాన్ని చేరవేసిందనే ఆరోపణలు ఎదుర్కొంటున్న యూట్యూబర్ జ్యోతిమల్హోత్రా సైతం వందేభారత్ ప్రారంభోత్సవ సమయంలో నగరానికి వచ్చిందని, ఆ సమయంలో ఇక్కడ కొంతమందిని కలిసిందనే ప్రచారం జరుగుతుండటంతో పోలీసులు ఆదిశగా విచారణ చేస్తున్నట్లుగా సమాచారం. ఇటీవల చోటుచేసుకున్న పహల్గాం దాడి, తాజాగా జరిగిన ఘటనల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు.అక్రమ వలసదారులపై కన్ను : నగరంలో అక్రమంగా నివాసం ఉంటున్న 100 మంది బంగ్లాదేశీయులను 4 నెలల వ్యవధిలో పట్టుకున్నారు. డుప్లికేట్ ఆధార్, ఓటరు గుర్తింపు కార్డులతో నగర పౌరులుగా చెలామణి అవుతున్నట్టు గుర్తించిన కొంతమందిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. వారికి సహకరించిన వ్యక్తుల వివరాలను రాబడుతున్నట్టుగా సమాచారం.అక్రమంగా ఉన్న విదేశీయులను గుర్తించి పంపివేయాలంటూ తాజాగా దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చింది. కేంద్ర నిఘా వర్గాలు కూడా ఉగ్ర కార్యకలాపాలపై హెచ్చరికలను జారీచేసిన నేపథ్యంలో హైదరాబాద్? నగర పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఖైరతాబాద్, సనత్‌నగర్, జవహర్‌నగర్, అంబర్‌పేట్ తదితర ప్రాంతాల్లో 15 మంది విదేశీయులను గుర్తించినట్టు సమాచారం.

**మారుపేర్లతో చెలామణి :** బంగ్లాదేశ్ నుంచి కొందరు అక్రమంగా బంగాల్ మీదుగా నగరానికి చేరినట్టుగా పోలీసులు గుర్తించారు. ఇప్పటికీ చాలామందిని అదుపులోకి తీసుకున్నప్పటికీ ఇంకొందరు జనావాసాల మధ్య ఉంటున్నట్టుగా భావిస్తున్నారు. వీరంతా కోల్‌కతాలో దళారుల నుంచి అక్కడి ఆధార్, ఓటరు ఐడీ కార్డులు పొందారు. నగరం వచ్చాక వాటి వివరాలతో ఆధార్ అడ్రస్?ను మార్చుకుంటున్నారు. రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో 5200 మంది రోహింగ్యాలు నివాసం ఉంటున్నట్టుగా నిర్ధారించారు.



**నలుగురు రోహింగ్యాల అరెస్టు :** పెద్ద అంబర్‌పేటలో తప్పుడు పత్రాలతో(ఫేక్ డాక్యుమెంట్లతో) నివాసముంటున్న నలుగురు రోహింగ్యాలు ఎల్బీనగర్ ఎస్‌వోటీ పోలీసులకు చిక్కారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు కేసు వివరాలను వెల్లడించారు. మయన్మార్‌కు చెందిన మహ్మద్ అర్మాన్ అలియాస్ సయ్యద్ ఉల్ అమీన్(32), నయీమ్ అలియాస్ హైరుల్(20) ఇద్దరూ సోదరులు. అదే దేశానికి చెందిన రుమానా అ క ్ ్ ర ్ అలియాస్ ముస్తఖీమా (26) ముగ్గురూ 2011వ సంవత్సరంలో అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించారు. తొలుత బాలాపూర్‌లోని శరణార్థుల క్యాంపులో ఆశ్రయం పొందారు.2014లో మరో రోహింగ్యా నగరంలో అప్పటికే అక్రమంగా ఉంటున్న మహ్మద్ హరిస్ అలియాస్ మహ్మద్ రిజ్వాన్(33) సాయంతో మహ్మద్ అర్మాన్ తప్పుడు స్వీయ ధ్రువీకరణ(సెల్ఫ్ డిక్లరేషన్) ఇచ్చి మంచాలకు చెందిన ఓ మీసేవా సెంటర్ నిర్వాహకుడి ద్వారా ఆధార్? గుర్తింపు ఐడీని సంపాదించాడు. ముస్తఖీమాకు ఆధార్ కార్డును సంపాదించాడు. ఈ విధంగా వీరంతా క్రమంగా పెద్ద అంబర్‌పేటకు నివాసం మార్చారు. అర్మాన్, ముస్తఖీమాకు 4 పిల్లలు జన్మించగా వారికి ఆధార్ కార్డులు వచ్చాయి. హరిస్ హఫీజ్‌బాబానగర్ ఒమర్‌కాలనీలోని జామియాసరియా మదరసాలో టీచర్?గా పనిచేస్తున్నాడు. ఎస్‌వోటీ ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ మీర్ ముదాసిర్ అలీ బృందానికి అర్మాన్, హైరుల్, ముస్తఖీమా, రిజ్వాన్ నలుగురూ చిక్కారు.

## చకచకా రాజీవ్ యువ వికాసం

**టీ మీడియా, మే 21, -హైదరాబాద్ బ్యూరో:** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద తొలి ఏడాదిలోనే రాష్ట్రంలో 5 లక్షల మందికి మంజూరు పత్రాలు జారీ చేయాలని సర్కార్ నిర్ణయించింది. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా చకచకా ఏర్పాట్లు సాగుతుండగా, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మాత్రం ఇంకా వేగంగా ఎంపిక ప్రక్రియ అనేది సాగుతోందిఇలా మండల స్థాయిలో లబ్ధిదారుల లెక్కలు తేల్చి ఆ జాబితాను జిల్లా కమిటీలకు అందించనున్నారు. వారు ఎంపిక చేసిన తుది జాబితా లబ్ధిదారులను ఈ నెలాఖరులోగా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోద ముద్రతో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు(జూన్ 02) వారికి మంజూరు పత్రాలు అనేవి పంపిణీ చేసేలా కసరత్తు చేస్తున్నారు. ఇలా ఖమ్మం జిల్లాలో 20,181, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 18,049 యూనిట్లు అందించేలా అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ పథకానికి ఖమ్మం జిల్లాలో 94,304, భద్రాద్రి కొత్తగూడెంలో 57,834 దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెప్పారు. ఖమ్మం జిల్లాలో బీసీ, ఎస్సీ యువత, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్టీ యువత అత్యధికంగా ఈ పథకానికి దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి కనిష్ఠంగా రూ.50 వేల యూనిట్లకు, గరిష్ఠంగా రూ.4 లక్షల యూనిట్లకు అర్జీలు అందాయని అధికారులు పేర్కొన్నారు.

### ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే

లబ్ధిదారులను తేల్చేందుకు గ్రామాల వారీగా దరఖాస్తులను ఆయా అధికారులు పరిశీలించనున్నారు. ప్రస్తుతం మండల కమిటీల ఆధ్వర్యంలో లబ్ధిదారుల జాబితా రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఒక కుటుంబంలో ఒక్కరికి మాత్రమే స్వయం ఉపాధి పథకం మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో కేటగిరీల వారీగా వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తున్నారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ పరంగా ఏ కార్పొరేషన్ నుంచి లబ్ధి పొందారా లేదా అని వారు గుర్తించనున్నారు.

• ఖమ్మం 20,181, భద్రాద్రి కొత్తగూడెం18,049 యూనిట్లు
• జూన్2న మంజూరు పత్రాలు



### జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదం తర్వాతే

ఏమైనా బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని చెల్లించకుండా డిఫాల్టర్లుగా మారినవారు ఎవరైనా జాబితాలో ఉన్నారా లేదా అని తేల్చే బాధ్యతలను బ్యాంకర్లకు అప్పగించారు. బ్యాంకర్ల నుంచి స్పష్టత వస్తే మండలాల వారీగా జాబితాలను రూపొందించి జిల్లా కమిటీకి ప్రతిపాదిస్తారు. అక్కడ కలెక్టర్ ఛైర్మన్‌గా, డీఆర్డీఓ కన్వీనర్‌గా ఉన్న జిల్లా కమిటీ లబ్ధిదారుల తుది జాబితాను రూపొందించనుంది. ఈ క్రతువు అంతా ఈ ఆదివారం లోగా పూర్తి కావాల్సిందే. అలా రూపొందించిన తుది జాబితాను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదానికి పంపిస్తారు. అలా మంత్రి ఆమోదం అనంతరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నారు.


గూగుల్ క్రోమ్ బ్రౌజర్‌లో లోపాలు 3లో..

40 రోజుల్లో చేతికందే పంట 3లో..

గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటన 3లో..

# కాంగ్రెస్ తోనే సర్వతోముఖాభివృద్ధి

## చెక్కుల పంపిణీ లో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**టీ మీడియా, మే 21, వనపర్తి బ్యూరో :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు, గ్రామీణ ప్రాంతాలు సైతం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తున్నాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని కళ్యాణసాయి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే తెలంగాణ రాష్ట్రం సర్వతో భివృద్ధి సాధిస్తుందనిమారుమూల ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాలకు సైతం ప్రభుత్వ పథకాలు గడపగడపకు చేరుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబడిందన్నారు.పల్లె ప్రాంతాల్లోని నిరుపేదలు సైతం ఎమ్మెల్యేలు, ఎంపీ, మంత్రులు, తినే సన్న బియ్యం భోజనాన్ని ప్రతి ఇంట్లో తింటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క ప థకం నిజమైన లబ్ధిదారులకు అందుతుందని మరో మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వ పాలననే కొనసాగుతుందనీరానున్న లోకల్ బాడీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెపిలిపించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన 503 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 12626000 కోట్ల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.అదేవిధంగా 201 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు సంబంధించి 20122316 కోట్ల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్లు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆయా మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు డైరెక్టర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, వనపర్తి మా మున్సిపల్ మార్చి వైస్ చైర్మన్, పట్టణ మాజీ కౌన్సిలర్లు, యువకులు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండగలు

## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





**టీ మీడియా మే 21, వనపర్తి బ్యూరో :** మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే వనపర్తి జిల్లాలో బక్రీద్, హనుమాన్ జయంతి పండుగలను సోదర భావంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. జూన్ 7వ తేదీన జరగబోయే బక్రీద్, హనుమాన్ జయంతి పండుగల సందర్భంగా బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో మతపెద్దలతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ , హనుమాన్ జయంతి పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నార.ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి జిల్లా పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో 3 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉంటేనే, పరిశీలించి అనుమతిస్తారని అన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తె ప్రమాదం వుంటుంది కాబట్టి వివిధ వర్గాల మతపెద్దలు యువతకు సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు.ప్రధానంగా జిల్లాలో ఏచిన్న సంఘటన జరిగిన ఎడిటింగ్ చేసి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టడం తద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా పెట్టిందని తెలిపారు. అదేవిధంగా సభలు, సమావేశాలు,ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ ,పార్కింగ్ ,పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చోరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ శాంతి సంఘ సమావేశంలో డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి మున్సిపల్ కమిషనర్, ఎన్ వెంకటేశ్వర్లు, సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వ పశువైద్యశాఖ ఏడి, మీరజ్ అహ్మద్, వెటర్నరీ డాక్టర్, మల్లేష్, జిల్లాలోని గోషాల నిర్వహకులు, వివిధ కులాల మత పెద్దలు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి కళ్యాణ మహోత్సవం

### ఆశీర్వదించిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే



**టీ మీడియా,మే 21,పెద్దపల్లి :** సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆధ్వర్యంలో,మానస-రాజేష్ ల కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది.తబిత బాలల సంరక్షణ సంస్థ పుత్రిక యన్.మానస,రేణుక యాకయ్య,ఏకైక పుత్రుడు యమ్.రాజేష్ కళ్యాణం బుధవారం సుముహూర్తంలో ఘనంగా వివాహం జరిగింది.ఈ వివాహానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు,డిసిపి కరుణాకర్,అదనపు కలెక్టర్ డి.వేణు,టిఎన్జిఓ అధ్యక్షులు బొంకురి శంకర్,జిల్లా ఉన్నతాధికారులు అధికారులు బంధుమిత్రులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.బుధవారం పెళ్లి చేసుకుంటున్నా నూతన వధూవరుల కోసం జిల్లాలోని టీఎన్జీవో సంఘం సేకరించిన 61 వేల 800 రూపాయల చెక్కును కలెక్టర్ అందించారు.

## మంత్రి హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్



**టీ మీడియా, మే 21,- కోదాడ :** తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కు ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణి స్తున్న హెలికాప్టర్ ను అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో పలు లిఫ్ట ఇరిగేషన్ పనుల పరిశీలనకు హైదరాబాదు నుంచి ఆయన హెలికాప్టర్లో బయలుదేరారు.ఈదురు గాలులు ఉరుములతో కూడిన వర్షం రావడంతో మేళ్ల చెరువులో దిగాల్సిన హెలికాప్టర్ కోదాడలోనే అత్యవసరం గా ల్యాండ్ అయింది, వాతావరణ శాఖ అధికారుల సూచన మేరకు అత్యవసరంగా ల్యాండ్ అయినట్టు తెలుస్తోంది. అనంతరం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ నుంచి హుజూర్ నగర్ కు రోడ్డు మార్గంలో వెళ్లిపోయారు.



## పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు

### -ఎమ్మెల్యే మేఘారెడ్డి

**టీ మీడియా, మే 21, వనపర్తి బ్యూరో :** 140 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీది ఒకే కుటుంబమని వట్ట వృక్షం లాంటి కాంగ్రెస్ పార్టీ నీడన ఉండే ప్రతి కాంగ్రెస్ వాది పార్టీ బలోపేతం కోసం సైనికునిల పనిచేయాలని వనపర్తి శాసనసభ్యులు సభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి పట్టణంలోనిఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.వనపర్తి నియోజకవర్గంలో కొంతమంది ప్రతిపక్ష నాయకులు శిఖండి రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో కుటుంబ తగాదాలు ఉన్నాయంటూ నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారని వారందరికీ ఈ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశమే చంపపెట్టు కావాలని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి జరగలేదంటూ సోషల్ మీడియా వేదికగా నిస్సిగ్గుగా ప్రచారం చేయడం వారికే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే విమర్శించారు..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని వేరే వారికి అవకాశం ఇస్తే కాళ్లలో కట్టే పెట్టి అభివృద్ధికి ఆటంకాలుగా మారతారని ఎమ్మెల్యే తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కొత్త పాత బేధం లేకుండా ఎలాంటి బేశజాలు లేకుండా ప్రతి ఒక్కరు పని చేద్దామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి , స్పోర్ట్స్ అ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ కిరణ్ కుమార్ , , మండల , గ్రామ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, సింగిల్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల అధ్యక్షులు,సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దలు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కారేపల్లిలో రాజీవ్ గాంధీ వర్ధంతి

**టీ మీడియా, మే 21, సింగరేణి (కారేపల్లి):** భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగంలో పురోగతికి మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ పునాది వేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల అన్నారు. బుధవారం కారేపల్లిలో రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.బస్టాండ్ సెంటర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా పగడాల మంజుల మాట్లాడుతూ దేశపురోగాభివృద్ధికి కంప్యూటర్ టెక్నాలజీని అవసరాన్ని గుర్తించిన రాజీవ్ గాంధీ ఆదిశగా ఆలోచన చేసి ఫలితంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమైందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశోధన రంగాన్ని విస్మరించారని, దేశాన్ని తిరోగమనలోకి నెడుతున్నారని విమర్శించారు.రాష్ట్రంలో పేదలకు అందుతున్న పథకాలపై ప్రతి కార్యకర్త ప్రచారం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉందని సీఎం రేవంతర్‌రెడ్డి భరోసా ఇస్తున్నారన్నారు.దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావటం ద్వారానే దేశంలో ఎలాంటి అలజడులకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉంటారన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయటమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కారేపల్లి మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, కారేపల్లి గ్రామ అధ్యక్షులు పోలగాని శ్రీనివాస్, నాయకులు గుగులోత్ భీముడు, అడ్డగోడ ఐలయ్య, ఎండి హనీఫ్, ధరావత్ వినోద్ నాయక్, ఈసాల ఛాయాదేవి, బానోత్ రూప్లానాయక్, షఫీ, గుగులోత్ హర్ష నాయక్, తాడ్వాయి రాములు, బండారి రాములు తదితరులు పాల్గొన్నారు.

## చేతి రాతను పెంపొందించుకోవాలి

### ఎపలుస శంకర్ గౌడ్



**టీ మీడియా, మే 21, వనపర్తి బ్యూరో :** పిల్లలు బాల్యం నుండే చేతి రాతను పెంపొందించుకోవాలనీ సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.బుధవారం స్థానిక రేడియంట్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన అందమైన చేతి రాతపై శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ న్యూ స్కిల్ అకాడమీ పక్షాన దాని డైరెక్టర్ తరుణ్ కుమార్ వనపర్తిలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల భావి జీవితం చదువుతో పాటు అందమైన చేతి రాతపై కూడా ఆధారపడి ఉంటుందని ,తప్పులు లేకుండా అందమైన చేతి రాత గల విద్యార్థులు చక్కటి మార్కులను సాధించే అవకాశం ఉందని శంకర్ గౌడ్ పేర్కొన్నారు.కళాత్మకమైన చేతిరాత వల్ల భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పొందవచ్చని ఆయన సూచించారు.ఈనాటి కార్యక్రమంలో కవి జనజ్వాల, డి.రాములు, వాఖ్యాత బైరోజు చంద్రశేఖర్, గంధం నాగరాజు, దర్శకుడు తరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ అవగాహన కార్యక్రమం



**టీ మీడియా, మే 21,:వనపర్తి బ్యూరో :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల వైద్యాధికారులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పై అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవ ప్రసంగం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వసి, స్టేట్ డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ మహిళల్లో సాధారణంగా కనిపించే సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, పురుషుల్లో ప్రొస్టేట్, ఒంటరి క్యాన్సర్ తదితర అంశాలపై నిపుణులు సమగ్ర సమాచారం అందించారు. స్క్రీనింగ్ పరీక్షల ప్రాముఖ్యత, ప్రారంభ దశలో గుర్తింపు వల్ల చికిత్సలో సాఫల్యం పొందే అవకాశాలు, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన పెంపు వంటి అంశాలపై చర్చ జరిగింది.ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ స్క్రీనింగ్ సదుపాయాలపై కూడా వైద్య సిబ్బందికి వివరంగా మార్గదర్శనం ఇచ్చారు. పలు ఆరోగ్య కేంద్రాల్లో ఇప్పటికే నిర్వహిస్తున్న స్క్రీనింగ్ శిబిరాల ఫలితాలు, అనుభవాలను ఇతరులతో పంచుకునే అవకాశమూ లభించింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సిడి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రామచంద్రరావు, , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారులు , జిల్లా ఎన్సీడీ సెల్ సిబ్బంది రియాశ్రీ నోడల్ ఆఫీసర్, శ్రీనివాస్ కొండ డిపిసి, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ మరణం తీరని లోటు

### -డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, మే 21, వనపర్తి బ్యూరో :** భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ కేంద్రంలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహనికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ గత 34 సం,,రాల క్రింద ఉగ్రవాదులచే బాంబు దాడిలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్ గాంధీ, ఇందిర గాంధీలు దేశం కోసం ప్రాణాలు ఇచ్చి శాంతి మార్గంలో భారతదేశాన్ని నడిపించిన చరిత్ర గాంధీ కుటుంబికులది అని అన్నారు.ఇప్పటి పాలకులు అయిన కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఇవాళ మహిళలపై, ఆదివాసీలపై, హరిజనులపై దాడులు చేసి దేశాన్ని విచ్చిన్నం చేసి దేశంపై వేరే దేశాలు యుద్ధం ప్రకటించిన పాకిస్థాన్ ఉగ్రవాదులు ఇండియా పై దాడి చేసి భారత పౌరులను హతమార్చిన బీజేపీ ప్రభుత్వం దీనిని రెచ్చగొట్టే దొరిణిలో రాజకీయపబ్బంగడుపుకుంటున్నారు. భవిష్యత్తులో శాంతియుతంగా దేశాన్ని కాపాడాలంటే రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలి అని అప్పుడే రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు నడిపించిన వాళ్ళం అవుతాం అని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు అయిన సెల్, ఓబీసీ సెల్, ఎస్సీ సెల్, మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## పేదోడికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్

### ఎడాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, మే 21, వనపర్తి బ్యూరో :** ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ 84 చెక్కులను 27,69,000 /-రూపాయలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.చిన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా మానవతాధృక్పథంతో అందరికీసీఎంఆర్ఎఫ్చెక్కులను అందజేస్తున్నామని అన్నారు.సీఎంరిలీఫ్ఫండ్చెక్కులను అందుకున్నలబ్ధిదారులుసీఎంరేవంత్రెడ్డికి, జిల్లెలచిన్నారెడ్డికి కృతజ్ఞతలుతెలియజేశారు.కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, సమద్ మియా,కదిరే రాములు యాదవ్, వ దేవన్న యాదవ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాముడు, సి .పెంటన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు నారాయణ,చీర్ల జనార్ధన్, కోళ్ల వెంకటేష్, రాగి వేణు, రాగి అక్షయ్,వెంకటేశ్వర్ రెడ్డి, సహదేవుడు ,అబ్దుల్లా ,పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మా వడ్లు ఎపుడు లోడ్ ?



**టీ మీడియా, మే 21 కొణిజర్ల:** మండల పరిధిలోని తనికెళ్ల ఐకెపి సెంటర్లో ఆరబోసి శాతం వచ్చినా కటా వేసిన వడ్లను బస్తాలు పటి వదిలేశారు అని రైతు అన్న ఆవేదన చెందుతున్నారు.సుమారు నెల రోజులు గడుస్తున్న ఇంతవరకు లారీలు రాక లోడ్ కాకపోవడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు పట్టిన బస్తాలు వడ్లు ఎక్కడ తడిసి దెబ్బతింటాయో అని నిద్ర లేని రాత్రులు గడపాల్సి వస్తుందని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు .

## రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**టీ మీడియా, మే 21, మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాజీ ప్రధాని స్వర్గీయ కి. శే రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుల మల వేసి ఘణ నివాళుల్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . అంనతరం హన్మంతన్న మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, ఎన్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, ఎన్ఎంసి మహిళ అధ్యక్షురాలు కడియాల ఇందిరా మరియు డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఆదిత్య రెడ్డి



**టీ మీడియా, మే 21, వనపర్తి బ్యూరో :** గోపాల్ పేట్ మండల్ లో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్ కుమారునీ వివాహానికి హాజరై ఇంద్ర తేజ లక్ష్మిలకు శు భాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, ప్రభుత్వ ప్లీడర్ కిరణ్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా కొత్తకోట పట్టణ మాజీ ఉపసర్పంచ్ బోయజ్ కూతురు వివాహానికి హాజరై సుగుణిత్సోహిని లారెన్స్ ల కు శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, ప్రభుత్వ ప్లీడర్ కిరణ్ , దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.


## రాజీవ్ గాంధీ ఆశయ సాధనకై కృషి చేద్దాం



**టీ మీడియా, మే 21, వనపర్తి బ్యూరో :** దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరం కృషి చేద్దామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో గల ఆయన రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుదేశ అభివృద్ధి కోసం ప్రాణాలర్పించిన నాయకుడని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమానికి హాజరైఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, పీసీసీ సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్పట్టణ అధ్యక్షులు, జిల్లా దిశా కమిటీ నెంబర్, మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మాజీ కౌన్సిలర్స్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సోషల్ మీడియా కన్వీనర్, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ ఐ ఎన్ టి యు సి నాయకులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవాలయాల పునరుద్ధరణ చెసిన హెూల్కర్

### ఎబిజెపి రాష్ట్ర నాయకురాలు నాగపరిమల



**టీ మీడియా, మే 21, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రం లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో లోకమాత అహల్య భాయి హెూల్కర్ 300 జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకురాలు అహల్య భాయ్ హెూల్కర్ రాష్ట్ర సమన్వయకర్త నాగ పరిమళ మాట్లాడుతూ మరాఠా రాజవంశానికి చెందిన రాణి అహల్య బాయి తన పదవ యేట మరాఠ్వాడ సర్దార్లలో ప్రముఖుడైన మల్కర్ రావు హెూల్కర్ కుమారుడు ఖండే రావు హెూల్కర్ తో వివాహం జరిగిన కొంతకాలానికే భర్త యుద్ధంలో మృతి చెందడంతో సతీసహగమనానికి సిద్ధమైన అహల్యబాయిని మామ మల్కర్ రావ్ అడ్డుకొని యుద్ధ విద్య, రాజనీతి పరిపాలనలో శిక్షణను ఇచ్చాడని , వారు చేసిన సేవలు భవిష్యత్ తరాలు కూడా గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ సబి రెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ఆర్.లోకనాథ్ రెడ్డి, విజయలక్ష్మి, బి.శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, జ్యోతి రమణ, జిల్లా నాయకులు సుమిత్రమ్మ, బండారు కుమారస్వామి, ఏ.సీతారాములు, విష్ణువర్ధన్ రెడ్డి,పెద్దిరాజు, మనివర్ధన్ సాగర్, బోయల రాము, కదిరే మధు, అశ్విని రాధ,వారణాసి కల్పన,ఎండి ఖలీల్, రాఘవేందర్ గౌడ్, రవి నాయక్, ప్రవీణ్ కుమార్,కవిత సూగురు, లక్ష్మి సరోజ, రాజశేఖర్ గౌడ్, నవీన్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు 30వేలు

### ఎఆర్టిసి విశ్రాంత ఉద్యోగుల సంఘ పోరాట ఘనత

### ఎ జిల్లా గౌరవ అధ్యక్షులు వాకిటి శ్రీధర్



**టీ మీడియా, మే 21, వనపర్తి బ్యూరో :** ఆర్టిసి సంస్థలో విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు ఇచ్చినట్లుగానే విశ్రాంత ఉద్యోగుల కూడా దహన సంస్కారాల కోసం మరణించిన రోజున ఇవ్వాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నో పోరాటాల వల్ల సాధ్యమైందని అధ్యక్షులు వాకిటి శ్రీధర్, అదనపు కార్యదర్శి సత్యన్నా తెలిపారు. గతములో విశ్రాంత ఉద్యోగులు మరణించిన తర్వాత డెత్ బెనిఫిట్స్ నెల,రెండు నెలల తర్వాత వచ్చేవి అని ఈ పరిస్థితులలో పేద కార్మికులు చాలా ఇబ్బందిపడేవారని దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర విశ్రాంత ఉద్యోగ సంఘం పలుమార్లు యాజమాన్యంతో పోరాడి సాధించడం జరిగిందని వారు తెలిపారు.ఈ జీ.ఓ యాజమాన్యం 10/2025 ద్వారా తేదీ 15మే 2025 రోజు సర్క్యులర్ జారీ చేసిందని వాకిటి. శ్రీధర్,సత్యన్న తెలిపారు. ఈ సదుపాయాన్ని విశ్రాంత ఉద్యోగుల కుటుంబ సభ్యులు వినియోగించుకోవాలని సూచించారు.తమ పోరాటాని గుర్తించి ఒప్పుకున్న యాజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటన

- రంగంలోకి నాగ్‌పూర్ నిపుణులు
- భవనాన్ని సందర్శించిన బాలల హక్కుల కమిషన్

**టి మీడియా, మే 21,హైదరాబాద్ బ్యూరో:** గుల్జార్‌హౌజ్ చౌరస్తాలోని భవనంలో జరిగిన అగ్నిప్రమాదానికి గల కారణాలను గుర్తించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. ఏసీ కంప్రెషర్లపై కెపాసిటీకి మించిన భారం పడటం వల్ల అవి పేలి ఉంటాయని తెలంగాణ అగ్నిమాపక శాఖ అంచనా వేసింది. షార్ట్ సర్క్యూట్ జరిగి ఉంటే ఆ ప్రాంతంలో మొత్తం విద్యుత్ సప్లై నిలిచేదని ఆ శాఖ అధికారులు విశ్లేషణ చేశారు. గ్యాస్ సిలిండర్ పేలుడు కూడా కారణంగా ఉండోచ్చని మరో విషయం తెర మీదకు వచ్చింది. ఈ ప్రమాదంపై భిన్నవాదనలు వస్తుండగా ప్రభుత్వం వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు నాగ్‌పూర్ నుంచి నిపుణుల బృందాన్ని పిలవనుంది.



### ఎల్టీమీటర్ వద్ద స్పార్క్‌తో ప్రమాదం

అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. జీం2 భవనంలో కింద మూడు వాణిజ్య పరమైన దుకాణాలు, పైరెండు అంతస్తుల్లో మొత్తం 8 గదులున్నాయి. ఇక్కడ ఏకంగా 14 వరకూ ఏసీలు ఇన్?స్టాల్? చేసి ఉన్నాయి. వాటికి హైగేజ్ కరెంటు తీగలు వాడారు. సామర్థ్యానికి మించిన విద్యుత్తును వినియోగించారు. ఆదివారం(మే18) తెల్లవారుజామున ఎల్టీ(లో టెన్షన్ కరెంట్ ట్రాన్సఫర్ మీటర్)మీటర్‌లో ఒక్కసారిగా స్పార్క్ రావటంతో మంటలు అంటుకున్నాయి. నిమిషాల వ్యవధిలోనే పాకుతూ ఏసీ కంప్రషర్స్‌కు చేరటంతో అవి పేలిపోయి తీవ్రమైన మంటలు చెలరేగడంతో, దట్టమైన పొగ అలుముకుంది. అప్పటికే గాఢనిద్రలో ఉన్న 21 మంది కుటుంబ సభ్యులు దట్టంగా పొగ వ్యాపించడంతో తలుపులు మూసుకున్నారు. పొగ ఊపిరితిత్తుల్లోకి చేరటంతో అపస్మారకస్థితిలోకి చేరుకున్నారు. సహాయక చర్యలు అందేలోపు ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మిగిలిన 14 మందిని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్టు అధికారులు తెలిపారు. కుటుంబ సభ్యుల సమక్షంలో మృతదేహాలకు పంచనామా నిర్వహించారు. ఇంట్లో లభించిన కొన్ని పత్రాలు, పెద్దఎత్తున బంగారు ఆభరణాలు, నగదు, ముత్యాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు.

**ఆ రోజు ఏం జరిగిందంటే**

ఆదివారం ఉదయం 5 గంటల నుంచి 5 గంటల 30 నిమిషాల మధ్యలో షార్ట్ సర్క్యూట్ జరిగింది. 10 నిమిషాల వ్యవధిలోనే పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ప్రహ్లాద్ మోదీ నడవలేక ఉన్న చోటనే అలాగే ఉండిపోయాడు. చిన్నకుమారుడు పంకజ్‌మోదీ తన భార్యతో కలిసి ఇంటి పై భాగంలోకి చేరినా ప్రాణాలతో బయట పడలేకపోయారు. ప్రహ్లాద్‌మోదీ భార్య మున్నీ భాయి వద్ద ఉన్న నలుగురు పిల్లలు ఆమె ఒడిలోనే ప్రాణాలు వదిలారు. తండ్రి వద్దనే ఉన్న చిన్నకుమారుడు పంకజ్‌మోదీ భార్య, ముగ్గురు పిల్లలు చనిపోయారు. ఇద్దరు కూతుళ్లతో సహా వారి ముగ్గురు పిల్లలు మృతి చెందారు.

### బాలల హక్కుల కమిషన్ సందర్శన

అగ్నిప్రమాదంలో పిల్లలతో పాటు పెద్దలు ప్రాణాలు కోల్పోవడం కలిచివేసిందని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డి అన్నారు. ప్రమాదం జరిగిన భవనాన్ని ఆమె మంగళవారం సందర్శించి వివరాలను తెలుసుకున్నారు.

# 40 రోజుల్లో చేతికందే పంట

## -దుంప'తో నెలకు రూ.15 వేల ఆదాయం



**టీ మీడియా, మే 21,హైదరాబాద్ :** దుంప కూరగాయల సాగు అన్నివిధాలా రైతులకు లాభదాయకమని, ఆదాయార్జనతో పాటు ఉపాధి, ఎగుమతి అవకాశాలు లభిస్తాయని, పోషకాహార భద్రతకు ఊతమిస్తుందని ఉద్యాన శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 40 రోజుల్లో వచ్చే పంటతో ముగ్గురు సభ్యులుండే కుటుంబం సగటు ఆదాయం నెలకు రూ.13,000-15,000 వస్తుందన్నారు. అదే 120 రోజుల్లో పండే వరి, ఇతర పంటల ఆదాయం రూ.3 నుంచి రూ.4 వేలే ఉంటుందని చెప్పారు. దుంప కూరలపై హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ కూరగాయల పరిశోధన, కేంద్రం, కేరళ దుంప కూరగాయల పరిశోధన సంస్థల ఆధ్వర్యంలో అఖిల భారత పంటల సమన్వయ పరిశోధన పథకం 25వ వార్షిక గ్రూప్ సదస్సు సోమవారం ప్రారంభమైంది. తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి దండా రాజిరెడ్డి అధ్యక్షత వహించగా, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంజయ్ కుమార్ సింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ సుధాకర్ పాండే, త్రివేండ్రం కేంద్రీయ దుంప కూరగాయల పరిశోధన స్థానం డైరెక్టర్ జి.బైజు, అటారి డైరెక్టర్ షేక్ ఎన్.మీరా, 21 రాష్ట్రాల్లోని 50 మంది పరిశోధన కేంద్రాల శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, నిపుణులు ఈ సదస్సులో పాల్గొన్నారు. దుంప పంటల ప్రాధాన్యాన్ని శాస్త్రవేత్తలు వివరించారు. ప్రపంచంలో వరి, అపరాల తర్వాత దుంప కూరగాయలది మూడో స్థానమని, ఇప్పటికే అధిక దిగుబడి, ఉత్పాదకత గల 155 రకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 'పంట ఉత్పత్తుల నిల్వ అవకాశాలు పెంచడంతో పాటు రైతుల ఉత్పత్తి సంఘాలతో అనుసంధానం చేసి, దేశంలోని ప్రతి పట్టణం చుట్టుపక్కల 50 కిలోమీటర్ల దూరంలో దుంప కూరగాయల సాగును ప్రోత్సహిస్తే వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయి. పంటల బ్రాండింగ్, మెరుగైన మార్కెటింగ్ కోసం స్వయం సహాయక బృందాలతో కలిసి పనిచేయాలి' అని సూచించారు.

# గూగుల్ క్రోమ్ బ్రౌజర్‌లో లోపాలు

- వెంటనే ఇలా చేయకపోతే పర్సనల్ డేటా హుష్
- హెచ్చరికలు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం

**టి మీడియా, మే 21, ఢిల్లీ బ్యూరో:** ప్రస్తుతం ఏదైనా సమాచారం కావాలంటే టక్కున గుర్తొచ్చేది గూగుల్ క్రోమ్. ఇది మనకు కావాలసిన సమాచారాన్ని ఇట్టే అందిస్తుంది. దీంతో ఎక్కువమంది క్రోమ్ బ్రౌజర్ ఓపెన్ చేసి సెర్చ్ చేస్తుంటారు. అయితే భారత్‌లో గూగుల్ క్రోమ్ బ్రౌజర్ ఉపయోగించే యూజర్లకు కేంద్ర ప్రభుత్వం హై-రిస్క్ అలెర్ట్ జారీ చేసింది. ముఖ్యంగా కంప్యూటర్లు లేదా ల్యాప్‌టాప్‌లలో గూగుల్ క్రోమ్ వాడేవారు తక్షణమే స్పందించాలని సూచించింది. క్రోమ్ బ్రౌజర్‌లో కొన్ని తీవ్రమైన భద్రతా లోపాలుండటాన్ని భారత ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ 'కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా-సి ఇఆర్టి-ఇన్ గుర్తించింది. ఈ లోపాల కారణంగా కంప్యూటర్‌ను సైబర్ నేరగాళ్లు రిమోట్‌గా యాక్సెస్ చేయొచ్చని, సైబర్ అటాక్‌లకు పాల్పడవచ్చని పేర్కొంది.

### ఈ ప్రమాదం నుంచి తప్పించుకోవడం ఎలా?:

గూగుల్ క్రోమ్ బ్రౌజర్‌కు చెందిన పాత వెర్షన్లలో కొన్ని లోపాలు ఉన్నాయని సి ఇఆర్టి-ఇన్ వెల్లడించింది. విండోస్ ఆపరేటింగ్ సిస్టంపై క్రోమ్ వాడేవారు 136.0.7103.114 వెర్షన్ కంటే పాతవి వాడుతుంటే ఈ ముప్పు పొంచి ఉందని తెలిపింది. అదేవిధంగా మ్యాక్ లేదా లైనక్స్ యూజర్లకు అయితే 136.0.7103.113 కంటే ముందున్న వెర్షన్లలో ఈ లోపాలు ఉన్నాయని వివరించింది. ప్రధానంగా ఈ రెండు రకాల బగ్స్ (లోపాలు) ముప్పునకు కారణంగా గుర్తించారు. ఈ లోపాలను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు యూజర్ల ల్యాప్‌టాప్‌ల నుంచి విలువైన వ్యక్తిగత సమాచారం, డేటాను దొంగిలించే ప్రమాదం ఉందనిస్పష్టం చేసింది. వినియోగదారులు తమ కంప్యూటర్లలో పాత క్రోమ్ బ్రౌజర్‌ను ఉపయోగిస్తున్నట్లయితే వెంటనే అప్‌డేట్ చేసుకోవాలని హెచ్చరికలు జారీ చేసింది. తద్వారా ఈ ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చని సూచించింది.

### క్రోమ్ బ్రౌజర్‌ను అప్డేట్ చేయడం ఎలా?:

ఇందుకోసం ముందుగా మీ కంప్యూటర్‌లో గూగుల్ క్రోమ్‌ను ఓపెన్ చేయండి. ఆ తర్వాత కుడివైపు పైభాగంలో కనిపించే మూడు చుక్కల (మెనూ) గుర్తుపై క్లిక్ చేయండి. ఇప్పుడు సెట్టింగ్స్‌లోకి వెళ్లి Help ఆప్షన్ సెలెక్ట్ చేసుకోండి. అనంతరం About Google Chrome ఆప్షన్‌పై క్లిక్ చేయండి. ఇలా చేసిన వెంటనే మీ గూగుల్ క్రోమ్ బ్రౌజర్ ఆటోమేటిక్‌గా తాజా వెర్షన్‌కు అప్డేట్ అవుతుంది. అంతే ఇలా సింపుల్‌గా క్రోమ్ బ్రౌజర్‌ను అప్డేట్ చేసుకుని మీ డేటాను సురక్షితంగా ఉంచుకోవచ్చు.

# బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే కేసులు



**టీ మీడియా, మే 21, సింగరేణి (కారేపల్లి):** గ్రామాల్లో బాల్య వివాహాలు ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదు చేస్తామని కారేపల్లి ఎంపీడీవో జీ.సురేందర్,కామేపల్లి ప్రాజెక్టు సీడీపీవో దయామణిలు హెచ్చరించారు. బుధవారం కారేపల్లి మండలం ఈట్యాతండాలో కిషోర బాలికల గృహాలను అధికారులు సందర్శించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. యుక్త వయస్సు వచ్చిన తర్వాతే బాలికలు వివాహాలు చేయాలని,అలా చేస్తేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. పెండ్లీడు రాక ముందు వివాహాలు చేయటం ద్వారా బాలికలు శరీరకంగా, మానసికంగా ఇబ్బందులు పడతారని వారు గర్భం దాల్చితే అనేక రుగ్మతలు కల్గుతాయని వివరించారు. పెండ్లి చేసిన ఇరుపక్షాల పెద్దలతో పాటు వరుడుపై కూడా కేసు పెట్టటం జరుగుతుందన్నారు. యువతి యువకులు 24న వైరాలో జరిగే మెగా జాబ్ మేళాను వినియోగించుకోవాలనికోరారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.రమణ, కార్యదర్శి వెంకట్‌సింగ్, అంగన్‌వాడీ టీచర్లు బీ.నగ్మా, బీ.శారద, వీ.బిందు తదితరులు పాల్గొన్నారు.

**ఆడ బిడ్డ తల్లిదండ్రుల సన్మానం**

మా ఇంటి మణిదీపంలో భాగంగా ఈట్యాతండాలో గుగులోత్ మోహన్- సుజాత దంపతులకు ఆడ బిడ్డ జన్మించటంతో బుధవారం అధికారులు తల్లిదండ్రులను సన్మానించి ధృవీకరణ పత్రాన్ని అందజేశారు.

# వధువరులను ఆశీర్వదించిన నేతలు



**టీ మీడియా, మే 21, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండల రైతు బంధు మాజీ కన్వీనర్ గుగులోత్ శ్రీను కుమారుడు గుగులోత్ వినోద్ వివాహం బుధవారం జరిగింది. ఈ వేడుకకు కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, ఎండీ.యాకూబ్ అలీ, తోగరు శ్రీను, మల్లేష్‌లు హాజరై నూతన వధువరులు వినోద్ ,ప్రియాంక లను ఆశీర్వదించారు.

**చిన్నారిని ఆశీర్వదించిన సీపీఐ(ఎం) నాయకులు**

మాణిక్యారంలో బుధవారం జరిగిన పోతర్ల మోహన్‌రావు- భవాని దంపతుల కుమార్తె శ్రీలత ఓనీల వేడుకకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, ఐద్వా నేత కొండబోయిన ఉమావతి లు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మేకల వీరన్న, పోతర్ల నాగేశ్వరరావు, వడ్డూరి వీరబాబు, దేగటి రాంబాబు, కొర్లపాటి రవి, ఈదర కోటేశ్వరరావు, అనసూరి శ్రీనివాసరావు, మోరపాక శ్రీనివాస్,బుసరాజు రామకృష్ణ, నాగమణి, స్వరూప, శ్రీదేవి, వీరమ్మ, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారుల దాడులను ఆపాలి

-జాజిరి శ్రీనివాస్



**టీ మీడియా,మే 21,పెనుబల్లి :** స్థానిక చలమాల సూర్యనారాయణ భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చిమట విశ్వనాథం అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్ రావు పాల్గొని మాట్లాడుతూ, దళిత బిసి వర్గాల సంబంధించిన వెనకబడిన వారు గత 25 సంవత్సరాల నుండి పోడు సాగు చేసుకుంటున్నారని, వారిపై ఫారెస్ట్ అధికారులు దాడులకు జరుపుతున్నారని తక్షణమే నిలుపుదల చేసి వారికి రక్షణగా నిలబడాలని, ఉపాధి హామీ కార్మికులకు రోజువారి 600 రూపాయలు కూలి ఇవ్వాలని, 150 రోజులు పని దినాలు కల్పించాలని, పోడు సాగుదాం గిరిజనులకు కరెంటు మోటర్లు కరెంటు సౌకర్యాన్ని కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలను అమలు చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, రాజీవ్ వికాస్ లోన్లు అరుగులైన యువకులందరికి ఇవ్వాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, తడికమళ్ళ చిరంజీవి, కొంజా రాములు, నేలమ్మ,విజయ కుమారి, చిలకా రమణ, రేసు పద్మావతి, రమాదేవి, పోతిని బుచ్చయ్య, చిలక రామ చంద్రుడు, గడ్డం శ్రీను,రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు

# సిసి రోడ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**టి మీడియా, మే 21, పినపాక ప్రతినిధి:** పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు బుధవారంఅశ్వాపురం మండలంలో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మండలంలో సుమారు అరవై లక్షల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, నిర్మాణం పూర్తయిన సిసి రోడ్లను ప్రారంభించారు. కళ్యాణపురంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయం, సిసి రోడ్డు, గొల్లగూడెం గ్రామం లో అంగన్ వాడి కేంద్రంకు శంకుస్థాపన, అశ్వాపురం లోని ఎస్సీ కాలనీ, బుడుగు బజార్,కాలువ బజారులో సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ సంక్షేమంగా భావిస్తూ, నిరంతరం ప్రజలతో మమేకమవుతున్నామని అన్నారు. పలుచోట్ల ఇందిరమ్మ ఇండ్ల సమస్యలపై వినతులను స్వీకరించారు. ప్రతిఒక్క పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీఇచ్చారు. కాంగ్రెస్ నాయకుడు ఓరుగంటి రమేష్ బాబు జన్మదిన కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహశీల్దార్ గా రాజారావు



**టి మీడియా, మే 21, పినపాక ప్రతినిధి:** అశ్వాపురం నూతన తహశీల్దార్ గా కొండపల్లి రాజారావు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసిల్దారుగా పనిచేసిన స్వర్ణ గుండాల మండలానికి బదిలీ కాగా, గుండాల మండలంలో తహసిల్దార్ గా విధులు నిర్వర్తించిన రాజారావు అశ్వాపురం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,రెవిన్యూ కార్యాలయంకు వచ్చిన ప్రజలు నేరుగా తనను సంప్రదించవచ్చని, దళారులను నమ్మవద్దని, ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని, పెండింగ్ పనులను పూర్తి చేయాలని సిబ్బందికి తెలిపారు.

# సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

-ఎస్ఐ రాజకుమార్



**టి మీడియా, మే 21, పినపాక ప్రతినిధి:** ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని కొందరు నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజకుమార్ అన్నారు. బుధవారం పినపాక కేజీబీవీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం తదితర అంశాలపై ఉపాధ్యాయులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పినపాక, కరకగూడెం మండల విద్యాశాఖ అధికారులు కొమరం నాగయ్య, జి. మంజుల, రెండు మండలాల రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి



**టీ.మీడియా. మే21. చింతూరు:** చింతూరు మండల కేంద్రం లో రాజీవ్ గాంధీ సెంటర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఈ రోజు కాంగ్రెస్ కార్యకర్తలు పూల హారాలు వేసి ఘనంగా నివాళు లు అర్పించి, దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ అహ్మద్ ఆలీ, నాయకులు జవహర్, బొక్కిలి నాగేశ్వరారావు, అక్బర్, బొక్కిలి ప్రసాద్, నరేష్, కన్నారావు, కృష్ణ, భూషణం, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

-సిపిఎం ర్యాలీ.




**టీ.మీడియా.మే21,చింతూరు:** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ బుధవారం సిపిఎం పార్టీ నిర్వహించిన బైక్ ర్యాలీలో రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎర్రం పేట నుండి చింతూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం అమరవీరుల స్థూపాల వద్ద ప్రధాన కూడలి లో ఏర్పాటుచేసిన సభలో కార్యదర్శి మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేసేదాంట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాల కుట్రలు పన్నుతున్నారని ఎనిమిది నెలలు కావస్తున్నా కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని. అయినా గాని ఉక్కు కర్మాగారం లాభాల బాటలో నడిచే విధంగా కర్మకార కార్మికులు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కర్మాగారం కార్మికుల శ్రేయస్సు కోరకుండా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిధులు కేటాయించకుండా కర్మాగారాన్ని ప్రైవేటు కరణ చేసేందుకు ప్రయత్నించడం పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధమని కార్మికుల హక్కులను కాలరాసే విధానాన్ని అడ్డుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఐక్య పోరాటాలు రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఉక్కు కర్మాగార ప్రైవేటీకరణ నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్న అనేక రకాల కార్మిక సంఘాలు ఏకమై అడ్డుకోవాలని అందులో భాగంగానే ఈరోజు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు లోకనాథం. కిలో సురేందర్. జిల్లా కార్యదర్శి బొప్పన కరణ్. మట్ల వాణిశ్రీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోత రామారావు. పల్లపు వెంకట్. జిల్లా కమిటీ సభ్యులు సిస%శీ% సురేష్. పులి సంతోష్. మేకల నాగేశ్వరరావు. ఐ వెంకటేశ్వర్లు. ఎంపీపీ కారం లక్ష్మి. పోడియం లక్ష్మణ్. ఎర్రంశెట్టి శ్రీనివాసరావు. కారం సుబ్బారావు. మెడకం చిన్నయ్య. ముర్రం రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అశ్లీల ఫోటోలు పంపిన కానిస్టేబుల్

## వేధింపులకు వివాహిత బలి



**టీ మీడియా,మే 21, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలో దారుణం జరిగింది. కానిస్టేబుల్ వేధింపులకు వివాహిత బలైంది. బత్తుల త్రివేణి అనే వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్‌కు చెందిన బత్తుల వీరయ్యకు అదే జిల్లా పాల్వంచ పట్టణం వికలాంగుల కాలనీకి చెందిన త్రివేణితో వివాహమైంది. కాగా త్రివేణిని కొంతకాలంగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం నామవరం గ్రామానికి చెందిన కానిస్టేబుల్ బత్తుల నాగరాజు మానిసికంగా వేధింపులకు గురి చేస్తున్నాడు. నాగరాజు వీరయ్యకు దగ్గరి బంధువు అవుతాడని తెలుస్తోంది. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చాతకొండ బెటాలియన్‌లో నాగరాజు విధులు నిర్వహిస్తున్నాడు. కాగా నాగరాజు కొంతకాలంగా త్రివేణి భర్తకు త్రివేణి అసభ్య పోటోలతో పాటు అసభ్యకర సందేశాలను వాట్సాప్ లో పంపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇంకా నీపెళ్లాన్ని ఎందుకు ఉంచుకుంటున్నావురా.. నీపెళ్లం సరైంది కాదురా, పనికిమాలింది అంటూ సందేశాలు పంపినట్లు ఆరోపణలు. ఈ క్రమంలో త్రివేణికి ఆమె భర్తకు మధ్య కలహాలు చోటు చేసుకున్నాయి. కానిస్టేబుల్ నాగరాజు వేధింపులు తాళలేక త్రివేణి ఇటీవల పాల్వంచ పట్టణం వికలాంగుల కాలనీలోని తన పుట్టింటికి వెళ్లిపోయింది. త్రివేణి ఫోటోలను, అసభ్యకర సందేశాలను భర్తకే పంపడంతో తీవ్ర మనోవేదనకు గురైన త్రివేణి ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను కుటుంబసభ్యులు పాల్వంచ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే త్రివేణి మృతిచెందినట్లు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. కానిస్టేబుల్ బత్తుల నాగరాజు వేధింపులు తాళలేకే తన కుమార్తె ఆత్మహత్యకు చేసుకుందని మృతిరాలి తండ్రి శివ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కానిస్టేబుల్ బత్తుల నాగరాజుపై కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# గ్రామపంచాయతీలలో నిధుల కొరత

## అభివృద్ధికి నోచుకోని గ్రామాలు

**టీ మీడియా,మే 21, సింగరేణి, (కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో ఉన్న 41 గ్రామ పంచాయతీలలో 358 వార్డులు ఉన్నాయి. 2011 లెక్కల ప్రకారం 54,149 మంది జనాభా కలిగిన ఖమ్మం జిల్లాలోని రెండవ అతిపెద్ద ఏజెన్సీ మండలం. నిధుల కొరతతో గ్రామపంచాయతీలు అభివృద్ధికి నోచుకోని దుస్థితి నెలకొంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అవుతున్న గ్రామపంచాయతీ నిధులు కేటాయించ కపోవడంతో గ్రామపంచాయతీలు అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఆగిపోయిన దుస్థితి ఏర్పడుతుంది. గ్రామ పంచాయతీలో పాలకవర్గాలు పదవి కాలం ముగిసి 18 నెలలు గడుస్తున్నా స్థానిక ఎలక్షన్స్ ఎప్పుడు జరుగుతాయో అనే సరైన అవగాహన లేకపోవడంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన గ్రామపంచాయతీ నిధులు రాక గ్రామాలలో ఎక్కడికక్కడే అభివృద్ధి పనులు ఆగిపోతున్నాయి. పంచాయతీలో నిధులు లేని కొరతతో ప్రత్యేక అధికారులు గ్రామాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసే విషయంలో విఫలం అవుతున్నారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేకుండా పోతుంది.




గ్రామపంచాయతీ కార్యదర్శుల నెల జీతాలతోనే గ్రామపంచాయతీలో కొన్ని అత్యవసర పనులు చేస్తూ ముందుకు నెట్టుకొస్తున్నారాని పలువురు కార్యదర్శులు వాపోతున్నారు. గ్రామపంచాయతీకి సంబంధించిన చెత్త సేకరించే ట్రాక్టర్లు లో సైతం రోజు వారి డీజిల్ పోయించలేక నానా తంటాలు పడుతూ వారానికి ఒకటి రెండు రోజులు మాత్రమే గ్రామాలలో ట్రాక్టర్ నడిపిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఈ సంవత్సరం వర్షాలు ముందుగా రావడంతో కనీసం వాటర్ ట్యాంక్ శు భ్రపరచుటకు బ్లీచింగ్ పౌడర్ గ్రామాల్లో అందుబాటులో లేకుండా పోయింది. గ్రామపంచాయతీలలో త్రాగునీటికి సంబంధించి ఏదైనా పెద్ద సమస్య వచ్చిన వాటిని చేయడానికి నిధులు లేకపోవడంతో ఎవరికి అయిన కాంట్రాక్ట్ ఇద్దామన్న , కాంట్రాక్టర్లు ముందుకు రాని పరిస్థితి మండలంలో నెలకొంటుంది. కాంట్రాక్టర్లకు గత సంవత్సరం 2024-2025 లో చెల్లింపులు చేసిన చెక్కులు సైతం ట్రెజరీ నందు సుమారు 11 నెలల నుండి జమ కాకుండా పెండింగ్ లో ఉండడంతో పనులు చేయడానికి ఆసక్తి చూపటం లేదని కాంట్రాక్టర్లు సైతం చేతులు ఎత్తేస్తున్నారని మండలంలో చర్చనీయాంశంగా మారుతుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ లకు నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధి చెందేవిధంగా తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని పలువురు కోరుకుంటున్నారు.

